

# ఒంటెకు ఒయాసిస్







ఎ. రాజా రామమోహనరావు

**కష్టాలలో పడ్డ మనిషికి ఎవరైనా చేయూత నిస్తే ఎంత బాగుండును అని ఉంటుంది. కనీసం సానుభూతి చూపినా బ్రతకగలనని అనుకోవడం సహజం. కాని సానుభూతి పేరిట ఇతరులు ఎవరైనా ఆ వ్యక్తిని స్వార్థానికి ఉపయోగించ ప్రయత్నిస్తే ఆమాత్రపు బ్రతుకు సైతం దుర్భరం అవుతుంది.**

విశాలంగా భూమిమీద రంగులా పరుచుకున్న ఇసుకలో బరువైన దేహాన్ని కుదుపుకుంటూ ఒంటె ... చంద్రనిప్పుల్లాంటి సూర్యుడి చేతుల్లోని ఇసుక మీద గమనం. కాని, ఒంటెకు కాళ్ళు కాలవు. పెద్ద బానలాంటి కడుపు. దారుణంగా అవసరమైతే మనుషులు ఆ బానని బద్దలు కొట్టి నీళ్ళు తాగుతారు. ఎడారిలో మనిషికి ఒయాసిస్ చాలా అవసరం. మరి ఒంటెకు కూడా ఒయాసిస్ అవసరమా? ...

చాలారోజులనుంచి తరుచుగా కళ్ళ తెరిచి నేను కంటున్న కల ఇది ...

• • •

ఆవిడ ఫక్కుమని నవ్వింది.

కూడా ఉన్న ఇద్దరిలో ఒకాయన ముఖం చిన్నబోయింది.

అలాంటి నవ్వులకి గుండెల్ని గిలిగింతలుపెట్టే శక్తి ఎంత ఉంటుందో, గుండెల్ని పిండే శక్తి అంత ఉంటుంది.

ఆవిడ అలా నవ్వటం తప్పా, ఒప్పా? ఆ విషయం నా కనవసరం. అసలు వాళ్ళ సంగతే అనవసరం. కాని, రైల్లో కార్నర్ సీట్లో కూర్చుని, కిటికీలోంచి వెలితిని మాన్తూ బరువుని పెంచుకునే కన్నా ఇదే నయం.

ఆవిడ ... వాళ్ళిద్దరూ ...

ఒకాయన భర్తగా అధికారం ఉన్నవాడు ... ఇంకో ఆయన ఇంకోరకంగా అధికారం సంపాదించుకుంటున్నవాడు. ఇదంతా నిజమైనా, కాకపోయినా నా ఊహ ... ఎదటి వారిని గురించి ఇటువంటి ఊహలు, అంచనాలు మంచివి కావని. . .

• • •

ఇంటి పెంకుల్ని, చూరుని పట్టుకుని చూపులు తెంపుకుందామన్నా తెగడం లేదు.

“రండి, బాబూ! ... బండికి టైమవుతూంది.”

ఈనాడు ఈ ఇల్లు వదిలి వెళ్ళినా, ఏనాటికేనా ఈ ఇంట్లోంచే నా ఆఖరి ప్రయాణం జరగాలి ... ఎవరో ధర్మాత్ముడు నిప్పులతో దోవ చూపిస్తుంటే, ఇంకో నలుగురు నాలుగు వేపులా సాయం చేస్తుంటే ...

బండినేను అడుగువేస్తుంటే నాలో ఉన్న దేమిటో నాకు తెలిసింది. నాన్ను గురించి ఆలోచన రానంత విషయం కాదిది. ఊరు మీద, పెరిగిన పరిసరాల మీద, ఆ ఇంటి మీద మమకారం, ఆ ఆలోచన ...

అప్పన్న ఒంటెద్దు బండి కదిలింది. శివాలయం, కోనేరు, పరంధామయ్యగారిల్లు ... ఒక్కొక్కటే దాటుకుంటూ బండి. అప్పన్న ఇదివరకు బండెక్కినప్పుడల్లా ఏవేవో చెప్పేవాడు. కాని, ఇప్పుడేం చెప్పటం లేదు.

ముప్ఫయిఅయిదు సంవత్సరాలు అంటిపెట్టుకు గడిపిన ఊరు. కళ్ళు తెరిచిన తొలి వెలుగు నుంచి ... జీవితానికి తోడునీడైన లక్ష్మి చితి నీలిమంటల వరకూ ఎన్నో అనుభవాలు నింపుకున్న ఊరు...

‘ఎందుకు? ఎక్కడికి ప్రయాణం?’ అని

ఎవరైనా అడిగితే ప్రవాహం రెప్పలు దాటకుండా ఆపడం కష్టం. కాని, ఎవరూ అడగరు. అందరికీ తెలుసు ... ఉద్యోగం పురుషలక్షణం ...

"బాబుగారు..." అప్పన్న పిలుస్తున్నాడు.

వినిపించింది. కాని, వినిపించనట్టే ఉంది.

"చాలా దూరం వెడుతున్నారు ... ఎప్పుడైనా వస్తారా మళ్లీ?"

'ఎప్పుడైనా వస్తానా?'

ఎంటి వాళ్ల నిశ్శబ్దం ఎవరి ప్రశ్నలకి వాళ్లే సమాధానం చెప్పుకునేలా చేస్తుందేమో ...

"అయినా ఎవరున్నారనిలే, బాబూ ... ఆ లక్ష్మి తల్లి ఆ వాడే ... ఉన్న ఆ ఇల్లు ... కాస్త భూమేకదా, ఎవరో ఒకరు లెక్కచూసి పంపుతూంటార్లే, బాబూ... చిన్నాడివైనా దర్మాత్ముడివి, ఆ మాత్రం పని ఎవరో ఒకరు చేయకపోరు ..."

'పరిస్థితులు చాటుచేసుకుని శాశ్వతంగా వీడ్కోలా?' అనిపించింది.

ఎదురుగా కదిలిపోతున్న ఊరు, కళ్ల ముందు కదులుతున్న జ్ఞాపకాలు ... చిన్నతనం ... అల్లరి, యౌవనం ... పచ్చటి పొలం, లక్ష్మి ... ఆ జీవితం, ఏమిటి ఇంక ఈ జీవితానికి మిగిలింది? ... ఆ చివరి ప్రయాణమేనా? ...

"లేదు, అప్పన్నా. రాకపోతే ఎలాగ? వస్తాను" అని చెప్పాను. కాని, మాటలు బయటికి రాలేదు. అప్పన్నకి వినపడనూ లేదు.

"ఇంక ఈ వీథి దాటితే స్టేషనే, బాబూ!"

ఆ వీథి దాటితే స్టేషనేనని అక్కడ పుట్టిపెరిగిన మా ఇద్దరికీ తెలుసు.

స్టేషన్... ప్లాట్‌ఫారమ్. దాటితే, అంతే. ముప్ఫయి అయిదేళ్ల అనుబంధం ...

కార్నర్ సీట్ ... అప్పన్న బరువైన చూపుల వీడ్కోలు ...

• • •

ఆవిడ ... వాళ్లిద్దరూ లేరు ... దిగిపోయారెక్కడో ...

వద్దనుకున్నా గతంలోకే పరుగు. దాన్నించి తప్పించుకోటానికి ఏదో ఆలోచన అవసరం ...

ఆవిడకి ముప్ఫయి ఏళ్లుంటాయేమో... అయినా, ఇంకా ఆకర్షణీయంగానే ఉంది ... ఛ ...

ఛ ... ఏమిటి?

వెళ్లబోయేది మటుకు ఊరుకాదు. కాని, అసలు నాకేమిటి? కావలసిందేమిటి? తెలిస్తే బాగుండును. తెలుసు ... కాని, అది నిజమని, నా మనఃస్థితికి అది కావాలని ఒప్పుకునే ధైర్యం లేక ...

• • •

గిన్నెల్ని మట్టి ఒరుసుకుంటున్న చప్పుడు ... మధ్యలో గాజులు. పుస్తకం చదవ బుద్ధి వేయటంలేదు.

గిన్నెల్ని లోపలపెట్టి వెడుతూంది. అందం ... ఆకర్షణల మాట ఎలా ఉన్నా నిండైన ఆడతనం ఉంది.

"నిన్నేమని పిలవాలి?" అని అడిగాను. 'నీ పేరేమిటి?' అని సూటిగా అడగలేకపోతున్నానని తెలుస్తూనే ఉంది.

"లక్ష్మి."

మృదువుగా నొప్పి కలిగించే దెబ్బ.

ఊరు మార్పు ఊహలో అంత బాధగా లేదు. అసంతృప్తిగా మటుకు ఉంది. మనసుకి చాలా స్వేచ్ఛగా ఉంది. చుట్టూ తెలిసినవాళ్లే అన్న ఇరుకు, ఇది కట్టుబాటు అన్న ఇబ్బంది తగ్గుతున్నాయి.

నేలమీద ఎండ కదులుతున్నంత మామూలుగా ఉంది ఆలోచన నాలో ...

గిన్నెల్ని మళ్లీ మట్టి ఒరుసుకుంటే బాగుండును. కిటికీలోంచి ఆశగా చూచిన కళ్లకి పెరటి వేపు తడి మట్టే కనిపించింది.

ఎవడో వెడుతూ వెడుతూ చుట్ట కొరికి 'థుప్' మని ఉమ్మేశాడు.

సరిగ్గా పరంధామయ్యగారికి కూడా అదే అలవాటు. 'థుప్' మని అదే శబ్దం. ఆయన చుట్ట హోండా కోసం కాలుస్తున్నట్టుంటుంది. ఆయన మాటల్లో విరుపుకి సాయం ఆ చుట్ట పొగ ...

వెలిగించిన చుట్టతోపాటే ఉపోద్ఘాతం మొదలయ్యేది.

"ఫలానా యుగంలో ధర్మం ఇన్ని పాదాల నడిచింది"



"లాటరీలో మొదటి ప్రైజు వచ్చినా ఆయన తన పాత వృత్తిని వదిలిపెట్టలేక పోతున్నాడు!"

అనేవారు ఓ పీల్పు పీల్చి ...

చుట్ట సగం అయ్యేటప్పటికి ...

"ఈవాడు మటుకు ... కలికాలం ఈమాత్రమేనా నడుస్తూందంటే ... ఏమిటి ... ఎవరో ఒకరు ఉండకపోరు, మన-శామాస్త్రే తీసుకోండి. ఏమైనా మనలా ... ముసకా ... కాని, ధర్మానికి కట్టుబడ్డాడు. ఒంటరివాడై ఆరేళ్లవుతున్నా పరాయి ముఖంవేపు కన్నెత్తి చూశాడా, చెప్పండి? వయసులో చిన్నయినా, ధర్మానికి కట్టుబడటంలో మన పెద్దవాళ్లలో లెక్కే ... మరి ఆ వంశం ఎలాంటిది? నిప్పులాంటిది కదూ!"

పరంధామయ్యగారి ఆ ధోరణే ఆ ఊళ్లో నాకు గొప్ప పేరు తెచ్చిపెట్టింది. రోడ్డమ్మట నడుస్తూంటే ఆడాళ్లు గౌరవంగా చూసేవారు. వయసు మళ్లిన ముసలాళ్లు బుద్ధిమంతుణ్ణి, సాధు జంతువుని చూస్తున్నట్టు, వయసులో ఉన్నవాళ్లు వాళ్ల తాతయ్యనో, పెత్తండ్రినో చూస్తున్నట్టు ఉండేవి వాళ్ల చూపులు.

ధర్మబద్ధంగా నడుచుకోవటంలో ఆనందం ఉంది. మనసుకి తృప్తి, గర్వం ఉంటుంది. ధర్మస్వరూపం ఏమిటి? ఎలాంటి పునాదుల మీద నిలిచింది ధర్మం?

పరంధామయ్యగారి ముందు పాపం, ధర్మానికి స్వరూపం లేదు. ఆయనకి ఏదోరకంగా ఉపయోగపడేదే ధర్మం ...

లక్ష్మి చితి మంటలు ఇంకా నా గుండెల్లో ఆరక ముందే, ఓదార్పు చాటుచేసుకుని వచ్చారు. ఆనాడు ఆయన చెప్పింది చక్కటి ధర్మం. మెల్లకంటి సర్వారు గేల్ల కూతురి మెడలో మనువుతాడు నా చేత కట్టించటానికి ఉపయోగించుకోవాలనుకున్న ధర్మం.

నాసంగతి నాకు తెలుసు. ఆ అమ్మాయి కేవలం చిన్న లంగాలతో దొడ్లో తిరగడం కూడా చూశాను నేను. కాదన్నందుకు ఆయనకు నామీద ఎంతో గౌరవం పుట్టింది. అందుకనే అందరి దగ్గరికి వెళ్లినా ధర్మబద్ధ ప్రవృత్తిని ఎంతగానో పొగుడుతాడు...

మనిషిని దారుణంగా లొంగదీసుకునేది పొగడ్త... దాని వెనక ప్రత్యేకత నిండిన గుర్తింపు...

ఆయన కసి నాకు తెలుసు

నా అంతగా నేను ఎలాగా వెళ్లి

ఒంటరిగా బతకలేని వాణ్ణి.

ఎవర్నీ అడగలేనని తెలుసు.

కేనా లొంగి ముందడు

నేపులా పరుమన్న

పరంధామయ్య గారు..

చాలా ధర్మాత

తన కున్న భక్తి

పొగడ్తలతో స్తు

ఉపయోగపడ

అవన్నీ క

తప్పించుకో

నాలు నన్ను

గలిగాను, ఎ

ఆ ఇల్లు

రూపం ...



లోయలో . . .

ఫోటో— ఎమ్. వి. ఎమ్. రాజు (బర్హామ్‌పూర్)

చోటులో ఇంకొక ళ్ళండకూడదని అందంగా మోసం చేసుకుంటూ ... ఆ ఊరు కాలట్నే ...

* * *

బరువుగా కమ్ముకుంటున్న చీకటి ... చీకటి దొడ్ల వేపు బద్ధకంగా గేదెల మందలు ... అరుగుల మీద వెలి బూడిదతో చిమ్నీలు తుడుస్తూ ఆడాళ్ళు...

ఆ మసక చీకట్లో కూడా చురుగ్గా సాగుతున్న కాళ్ళు ఈ ఊరికి బాగా అలవాటు పడ్డాయి. ఈ చిరాకు తో కూడా ఆటే సాగుతున్న ఆలోచన మనసుకు మరో వేపు మున్నదాన్ని బాగా గుర్తిస్తూంది.

మనసులోని అసంతృప్తికి చిహ్నం చిరాకు ... దీన్ని పెరగనీయకూడదు...

ఇన్నేళ్ళ సర్వీసులో క్లాసులో పిల్లలమీద అకార ణంగా ఇంత చిరాకు పడిం దెప్పుడూ లేదు. వాళ్ళ మధ్య జీవితం గడపటం, వాళ్ళ భావికి పునాదులు వేసే ఉద్యోగం ... అదృష్టంగా భావించిన కాలం.

కాని, ఈనాడు వాళ్ళ మీదే చిరాకు, విసుగు ...

ఇది కేవలం బలహీనత ... అది నాలోనే ఉంది ... ఊళ్ళో లేదు... పరిసరాల్లో లేదు.

ఒక్కొక్క ఇంట్లో హరికన్ లాంతర్లు వెలుగు తున్నాయి.

లక్ష్మిని రోజూ చూస్తూనే ఉన్నాను. ఉద్దేశం లోపల సన్నగా కదులుతూనే ఉంది. కాని, ఈ రోజు గుండెల్లో ఏదో వెలుగు ...

అందుకనే అడుగరిగాను ఇల్లు చేరగానే, "లక్ష్మీ, ఏమంటావు?" అని.

"నేను నలిగిన మనిషిని, బాబూ ..." నేను జబ్బు పడ్డ మనిషిని అన్నంత సహజంగా ఉందా గొంతు. అలా అనటంలో బాధ ఉంది.

'ఆ లెక్కన నేనూ నలిగినవాణ్నే.' నా గొంతులో భావన నాకే తృప్తిగా ఉంది.

నెమ్మదిగా తల ఎత్తింది లక్ష్మి ... ఆ కళ్లలో సన్నటి ఒయాసిస్ నీటితెర, దానిమీద హరికన్ లాంతరు వెలుగు ...

* * *

పెళ్లయిన రెండేళ్ల తరవాత ఈనాడు తెలుసు కున్నది, నాకు కావలసింది నిర్ణయించుకోవటంలో నేను పొరబడలేదని ...

ఎడారిలో మనిషికి ఒయాసిస్ అవసరం చాలా ఉంది. కేవలం జీవిగా పరిగణిస్తే ఒంటెకు అంతే ... పోల్చి చూస్తేనే భేదం ... ఎడారిలో ధర్మసూత్రం ఒంటె కన్న మనిషికి ఒయాసిస్ అవసరం ఎక్కువని ... అవసరాన్ని బట్టి, పరిస్థితుల్ని బట్టి ఏర్పడ్డ ధర్మ సూత్రం అది ...

నమ్మిన ధర్మాన్ని ఆచరిస్తూ, మానసికంగా తృప్తి ననుభవించేవాడు పదిమందిలో నేను ధర్మాత్ముణ్ణి అని డొమ్ము విరుచుకోడు.

'నువ్వు ధర్మాత్ముడివి' అని ఇతరులు ఇచ్చే బిరుదు బరువు నాకు తెలుసు. సామాజికంగా ఆలోచిస్తే రెండే ధర్మసూత్రాలు ... ప్రతి జీవికి రెండుపూట్లా ఆహారం, తల దాచుకోటానికి గూడు...

వ్యక్తిగా ఆలోచిస్తే ఒక్కటే ధర్మసూత్రం ... మన బలహీనతల వల్ల ఎదటివాళ్లని హింసించకుండా ఉండటం.

ఆ ధర్మాత్ముల ఊరు మళ్లీ వెళ్లినా వెళ్లకపోయినా, పరంధామయ్యగారిని మళ్లీ చూసినా చూడకపోయినా నేను ధర్మం తప్పలేదనే ధైర్యం ఉంది. ఈనాడు జీవితం నిండుగా ఉంది. ఎవరిమీద అకారణంగా చిరాకు పడటంలేదు.

ఆఖరి ప్రయాణానికి నిప్పులు పట్టుకుని ఏ ధర్మా త్ముడు దారి చూపించనక్కర్లేదు. నా రక్తమే దారి చూపిస్తుం దీనాడు...

వంశానికి, ధర్మానికి సంబంధం ఏమిటో? ధర్మాన్ని సంప్రదాయబద్ధం చేయటం ఎందుకో...ఈనాటికి నాకు అర్థం కాలేదు. సమయాన్నిబట్టి, సామాజిక పరిస్థితుల్ని బట్టి మారుతున్న ధర్మం వ్యక్తిగత ఆను భూతుల్ని ఆలోచించదా? ... ధర్మ దృష్టి అంతవరకు వెళ్లదే ... కాని, పరంధామయ్యగారి లాంటివాళ్ళు అడ్డుపెట్టిన కత్తులు ...

రెండేళ్ళుగా మరిచిపోయిన ఈ తలపులన్నీ మళ్ళీ ఎందుకు తల ఎత్తాయి ఈనాడు... ఆ వార్త విన్నాక ... ఆ చెవిన ... ఆ చెవిని నా వరకు చేరిన వార్త అది. పరంధామయ్యగారు ఎవరి ఇంట్లో అన్నారట...

"మన రామం పెళ్ళాం ... పిడుగులాంటి వాకటరే, నిక్షేపంలాంటి కన్నెపిల్లలు దొరక్కనా ... ఆ ఊళ్ళో లక్ష్మిట ఎవరో చెడిపోయిందాన్ని చేరదీసి ... ఒక కుర్రాడట కూడా ... ఇలా ధర్మభ్రష్టుడు అవుతా డనుకోలేదు" అని. ★